**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 10 జూన్, 2022.**

## అరెస్టులకు ఖండన

జగజ్జీవన్ విద్యుత్ పథకాన్ని ఎటువంటి షరతులు లేకుండా అమలు చేయాలని కోరుతూ ఇంధన శాఖ అధికారులకు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్ళిన దళిత సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండిస్తున్నది.

200 యూనిట్లలోపు విద్యుత్‌ను వాడుకునే దళిత, గిరిజన ప్రజలకు జగజ్జీవన్ విద్యుత్ పథకం క్రింద ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నారు. కాగా తాజాగా రాష్ట్ర ప్రభుత్వం దళిత, గిరిజనుల కాలనీలు, తండాలలో ఉ ండేవారికి మాత్రమే ఈ పథకం వర్తించేలా ఆదేశాలిచ్చింది. ఇది పూర్తిగా అసంబద్ధం. దళిత, గిరిజనులను పథకానికి దూరం చేయడానికి చేసింది. ఈ ఆదేశాలను వెనక్కు తీసుకోవాలని ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇందన శాఖ కార్యదర్శికి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్ళిన కెవిపిఎస్ నాయకులు అంద్ర మాల్యాద్రి, జి.నటరాజ్, జి.క్రాంతికుమార్, దళిత జాగృతి సేన అధ్యక్షుడు కె.గణేష్ తదితరులను కార్యాలయం గేటు వద్ద ఆపివేయడమే కాకుండా అరెస్టు చేయడం దుర్మార్గం. ప్రభుత్వ అధికారులను కలవడానికి వెళ్లిన వారిని కూడా అరెస్టు చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి నియంతృత్వ పోకడలను విడనాడాలి.

మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యుత్ వినియోగపు పరిధిని 300 యూనిట్లకు పెంచాలి. కాలనీలతో సంబంధం లేకుండా ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఎక్కడ నివాసమున్నా ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి